ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయవార్తలు

తేదీ 30-07-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వస్తు, సేవల పన్ను-GST ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలని, జీఎస్టీ పరిధిలోనిసంస్థలు సక్రమంగా పన్ను చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులనుఆదేశించారు.
2. గత సార్వత్రిక ఎన్నికల్లోదక్షిణ తెలంగాణలో బీజేపీకి సీట్లు రాకపోయినా,ఓట్ల శాతంపెరిగిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు అన్నారు.
3. కాంగ్రెస్ ప్రభుత్వం గత 20 నెలలుగా ప్రజలనుమోసం చేస్తోందని, ఎన్నికల హామీలనువిస్మరించిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.
4. రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడినతేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ విభాగం తెలిపింది.

-------------------------------

జీఎస్టీ-సీఎం

రాష్ట్రంలో వస్తు, సేవల పన్ను-GST ఎగవేతలకు అడ్డుకట్టవేయాలని, జీఎస్టీ పరిధిలోని సంస్థలు సక్రమంగా పన్ను చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదే సమయంలో చెల్లింపుదారులకు సంబంధించిఅనుమానాలు, సందేహాల నివృత్తికి కాల్‌సెంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్షనిర్వహించారు. ఈ సెంటర్ నిర్వహణలో కృత్రిమ మేథను వినియోగించుకోవాలనిసూచించారు. జీఎస్టీ, ఇతర పన్నుల విషయంలోపొరుగు రాష్ట్రాలు

అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి మేలైన విధానాలను స్వీకరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**(డెస్క్)**

-------------------------

**రాంచందర్ రావు-భద్రాచలం**

గత సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణతెలంగాణలో బీజేపీకి సీట్లు రాకపోయినా, ఓట్ల శాతం పెరిగిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు అన్నారు. రాబోయే స్థానికఎన్నికల్లో ఈ ప్రాంతంలో కూడా బీజేపీ ఎక్కువ సంఖ్యలో గెలుస్తుందని నమ్మకం వ్యక్తంచేశారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటించిన రామ చందర్ రావు ఉదయం భద్రాచలం సీతారామచంద్ర స్వామినిదర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల్లో బీజేపీ పట్ల విశ్వాసం పెరిగిందని అన్నారు.

**(పీటీసీ,భద్రాచలం)**

------------------

**కేటీఆర్-సిరిసిల్ల**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత 20 నెలలుగా ప్రజలను మోసం చేస్తోందని, ఎన్నికల హామీలను విస్మరించిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంరైతులు, నిరుద్యోగులు, వృద్ధులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్నినిర్లక్ష్యం చేసిందని, రైతులకు రుణమాఫీ, రైతుబంధు వంటి పథకాలను అమలు చేయలేదన్నారు.

**(పీటీసీ, సిరిసిల్ల)**

--------------------

**హరీశ్ రావు-సంక్షేమ పాఠశాలలు**

రాష్ట్రంలో రోజురోజుకు పతనమవుతున్న గురుకుల వ్యవస్థను గాడిన పెట్టాలని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వంటితీవ్ర సమస్యలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ నివేదిక అడిగినా ప్రభుత్వంలో చలనం లేదని, ఇది విద్యార్థుల భద్రత, ఆరోగ్యం పట్లప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శించారు.జోగులాంబ గద్వాల్ జిల్లా ఆలంపూర్ లోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కరించాలంటూ జిల్లాకలెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇవ్వాలనే ఉద్దేశంతో సుమారు 40 మంది విద్యార్థులు ఉండవల్లిమండలం పుల్లూరు గ్రామం అలంపూర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్‌కు పాదయాత్రగా బయల్దేరగామార్గమధ్యంలో పోలీసులు వారిని అడ్డుకోవడాన్ని హరీశ్ రావు ఖండించారు.

**(డెస్క్)**

--------------------

**వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన**

ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ పథకంపై హైదరాబాద్ గాజులరామారం లోనిఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఈ ఉదయం జరిగిన అవగాహన శిబిరంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలయజమానులు, మానవవనరుల అభివృద్ధి నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఉపాధి ఆధారిత ప్రోత్సాహకం - ELI పథకంగా గతంలో అమలయిన, ప్రధానమంత్రివికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన వల్ల ఉద్యోగులకు,సంస్థల యజమానులకు లబ్ది చేకూరుతుందని డిప్యూటీ చీఫ్ లేబర్కమిషనర్ D. శ్రీనివాసులు ఈ సందర్భంగా వివరించారు. వచ్చే రెండేళ్ళలోదేశ వ్యాప్తంగా మూడున్నర కోట్ల మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్నిచేపట్టినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మొదటి సారి ఉద్యోగంలో చేరిన

వారికి రెండువిడతలుగా EPF వేతన ప్రోత్సాహకాలతో పాటూ సామాజిక భద్రతా ప్రయోజనాలూ ఉంటాయని, ఈ పథకం వల్లయజమానులకూ ఆర్ధిక ప్రోత్సాహకాలుంటాయని చెప్పారు

**MSL**

------------------------

**నటరాజన్ పాదయత్ర-సంగారెడ్డి**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలనుప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు AICCరాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర చేపడుతున్నట్లువైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. మీనాక్షి నటరాజన్ ఆగస్టు1న సాయంత్రం 5 గంటలకు అందోల్నియోజక వర్గంలో పాదయాత్ర తో పాటు, 2న జరిగే శ్రమదానం, పార్టీ కార్యకర్తలతో సమావేశం అవుతారని చెప్పారు. వీటిని విజయవంతం చేయాలని  కార్యకర్తలకు సూచించారు.

**(పీటీసీ,సంగారెడ్డి)**

----------------------

**ఖమ్మం- అటల్ టింకరింగ్ ల్యాబ్**

ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ పథకం కింద ఎంపికైన ఖమ్మం జిల్లా కొణిజర్లమండలంలోని సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ల్యాబ్ ను ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ ఈ ఉదయంప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు సాంకేతిక బోధనఅందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

**(PTC, khammam )**

---------------------------

**ఇస్రో-నిస్సార్ భారత్ వరంగల్ – డీఎంహెచ్ఓ**

వరంగల్ జిల్లాలోవానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించేందుకుఅన్ని గ్రామాల్లో తగిన చర్యలు తీసుకుంటున్నట్టు, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపైనా ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టినట్టు జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆకాశవాణికి తెలిపారు.

**(సౌండ్ బైట్.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి)**

**( వరంగల్ జిల్లా పి టి సి)**

----------------------------

ప్రధానమంత్రి ఉజ్వల యోజన-సిరిసిల్ల

కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలు, పేద మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన లబ్దిదారు లోకోజీ భవాని చెప్పారు.ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం పొయ్యిల పొగతో వచ్చే కంటి, ఆరోగ్య సమస్యల నుండిఉపశమనం లభించిందని ఆకాశవాణితో తెలిపారు.

**(సౌండ్ బైట్, లబ్ధిదారు లోకోజీ భవాని)**

**(పిటిసి, రాజన్న సిరిసిల్ల)**

-----------------------

ఎంపీ చామల –మోదీ

ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత్–పాకిస్తాన్ మధ్య జోక్యంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనలపైప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టత ఇవ్వకపోవడాన్ని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలసందర్భంగా ఈ రోజు

విలేకరులతో మాట్లాడుతూ నిన్న జరిగిన చర్చలో డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి స్పందించలేదన్నారు.

**(పీటీసీ,యాదాద్రి)**

----------------------

**వాతావరణం**

రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడినతేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ విభాగం తెలిపింది.40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు కూడా వీస్తాయని పసుపుహెచ్చరిక జారీ చేసింది. మరోవైపు వర్షాల కారణంగా రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలలోవరదలు గణనీయంగా పెరిగింది. నాగార్జున సాగర్,జురాలా, హైదరాబాద్ సమీపంలోని ఉస్మాన్ సాగర్, హిమాయత్‌సాగర్ లో వరద నీరు భారీగా వచ్చి చేరింది.

**(డెస్క్)**

---------------------

**నాగార్జున సాగర్**

ఎగువ నుంచి భారీ వరద నీరు వస్తున్నాడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచినాగార్జున సాగర్ కు దాదాపు 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో అందుకు సమానమైన నీటిని వివిధమార్గాల 2 లక్షల 66 వేల 542 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన ఉన్నశ్రీశైలం ప్రాజెక్టు కు జూరాల, సుంకేసుల జలాశయాల ద్వారా దాదాపు 2లక్షల 76వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతోక్రస్ట్ గేట్లు, విద్యుత్ దాదాపు రెండు లక్షల 90 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదలచేస్తున్నారు.

**(పీటీసీ నల్లగొండజిల్లా )**

------------------------

ఎల్లంపల్లి ప్రాజెక్ట్

భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో మంచిర్యాల జిల్లా గుడిపేట వద్ద గలశ్రీపాదసాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లో ఐదురోజుల్లోనే నీటి మట్టం ఐదు టీఎంసీలకు పెరిగింది. ఎగువ ప్రాంతాల నుంచి 5 వేల 884 క్యూసెక్కులు ఇన్ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో కింద హైదరాబాద్ మెట్రోవాటర్ వర్క్స్ సుజల స్రవంతి పథకానికి 319 క్యూసెక్కులు, ఎన్టీపీ సీకి 121 క్యూసెక్కులునీటిని తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**(పిటిసీ మంచిర్యాలజిల్లా)**

------------------

**ఆసిఫాబాద్ –రేషన్ కార్డులు**

ఆసిఫాబాద్ జిల్లాలో అర్హులైనప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని శాసనమండలిసభ్యులు దండే విఠల్ అన్నారు. జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లాకలెక్టర్ వెంకటేష్ దోత్రేతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

**(పీటీసీ, ఆసిఫాబాద్)**

--------------------